
# క్రై



ఈశ్వర్

తెల్లవారకముందే ప్రభాకరం అలా వెలిగిపోవడాన్ని కవులు ఎన్నోవిధాలుగా సమర్థించవచ్చు. చమత్కరించవచ్చు.

హిమసుందరీమణుల గాఢపరిష్వంగనాల్లో చిక్కుకొన్న వృక్షరాజములు తలలూచేలా మృదుమధురంగా మందమారుతం గానమాలపిస్తున్న సుందర దృశ్యాన్ని అతడు వీక్షించాడనో....

తన కోపాగ్నికి వాడి వడలి పోయిన ప్రియురాలి కపోలములను దగ్గరగాచూపిన అధరాలు "అయ్యో" అని స్పృశించగా.. ఆది ...దంతక్షతమైన చిహ్నంగా మారడాన్ని మధురభావనా లహరిలో .అవలోకించాడనో

కాని అదేమికాదు . . కానేకాదు.

ప్రభాకరం లేవగానే అతనికి కనపడింది—రోజుక్యాలెండర్‌లో గాలికి రెండు మూడు కాగితాలవెనక రెపరెపలాడుతూ బావుటాలా నిలబడివున్న ప్రస్తుతారీఖు.

అందుకే ప్రభాకరం అలా వెలిగి పోయింది.

ఆ పాతపెంకుటింటి కిటికీలోంచి ... బయటకు చూస్తూ దూరంగా పడుతూవున్న మంచును చూసి, చలిగా వుందనిపించి, తన ప్రక్కనే పడుకొనివుండే భార్యను తడుముబోయి—దిండు తగిలి దెబ్బ తిన్నాడు.

లేచికూర్చొని చూస్తే—వంటగది ప్రక్కనే, అంట్లు—తోముతూ వుంది. కార్యేషు దాసి,

"ఛీ ఛీ నాన్‌సెన్స్ ఈ ఆడాళ్ళ కెప్పుడూ అంట్లూ, తిండితప్ప మొగుడి సంగతే పట్టించుకోరు." విసుక్కున్నాడు ప్రభాకరం. ఆరోజు ఇంకా బాగా విసుక్కో-వాలనిపించి, ఈలోగా కిటికీ అవతల—రోడ్ మీదనుండి-అందమైన ఆ అమ్మాయి పోతూవుండడాన్ని చూసి, విసుగును వాయిదా వేసుకొని 'రిస్ట్‌వాచి' తీసి 'టైమ్' ఠరుకు సరిచేసుకున్నాడు.

రాత్రి తను మర్చిపోయి 'వాచ్'కి 'కీ' ఇవ్వకపోతే అది ఉదయానికి ఆగిపోవడం,సరిగ్గా ఏదో 'ఇనిస్టిట్యూట్'కి ఆరు గంటలకు పోతూవుండే ఆ అమ్మాయిని చూసి 'టైమ్' పెట్టుకోవడం ప్రభాకరం దినచర్య.

"రెండువందల రూపాయల్లో ఏభై అద్దెకు పోతుంది. బియ్యానికి, పెచ్చాలకు నూటపది వేసుకొంటే ... మిగతా నలభై రూపాయలు—గోపికి, శివరాముడికి ఫీజులు కట్టాలి. సినిమా చూపి రెండు నెలలైందని కరణేషు మంత్రి అంటూవుంది. బట్టలకొట్టువాడికి ఈ నెలైనా కొంత ముట్టచెప్పాలిమరి ... అన్నట్లు లాండ్రీబిల్లు అయితే ఈసారి కూడా "ఇన్‌స్టాల్‌మెంట్‌బేసిస్' లో రేడియో కొనడానికి కుదరదు కాబోలు..

"అరేయ్ ఏమిట్రా అది చదువు కోకుండా అలా గోలచేస్తున్నారు ." ప్రభాకరం వరండాలోకి వచ్చాడు.

"నాన్నా .. రవికి పలక అవసరం లేదు నాన్నా వాడికి నిన్న బళ్ళో పలక పూరికినే ఇచ్చారు. నాకు ఈ సారైనా బంతి కొనునాన్నా . "శివరాముడి మాట లకు ప్రభాకరం జవాబు చెప్పేలోగానే గోపీ అడ్డు తగిలాడు.

"వాడికి బంతి కొనకు నాన్నా వాడు సరిగ్గా చదవకుండా బంతి పట్టుకునే తిరుగుతాడు." తమ్ముడిపైవున్న పాత కక్షను సమయానికి ఉపయోగించుకోవ డానికి ప్రయత్నించాడు గోపీ.


"అందుకనే నువ్వు 'ధర్మఘారం' డింకీ కొట్టావు". అన్నయ్య విమర్శపై శివరాముడి వ్యాఖ్య.

"చూద్దాంగా. నీ ఫస్టుఫారం" ప్రతి వ్యాఖ్య.

"నాన్నా...చూడునాన్నా...నాపలక." ఎనిమిదేళ్ళ రవి, వాడికి కొత్తగా ఇచ్చిన



యువ




పలకను సంతోషంగా తీసుకొచ్చి చూపించాడు.

"ఆహా .. బావుందిరా పలక ముప్పావలా ఖరీదు . చేస్తుంది. ప్రభుత్వం అంటే అలాఉండాలి— అన్నట్లు-- ఏరాగోపి మనరాష్ట్రాన్ని ఇప్పుడే పార్టీ పరిపాలిం స్తుందిరా "

"ఏమో నాన్నా .ఈరోజు పేపరు చూస్తేగాని తెలియదు. రాత్రికి రాత్రే అన్నీ మారిపోతుంటాయి ఒకోసారి "

"అదీ నిజమేరా" అంటున్న భర్తను చూసి, వస్తూన్న నవ్వును పెదాల్లో నొక్కిపెట్టుకుంటూ కాఫీతెచ్చి ఇచ్చింది రమణి.

"ఆ... మహా ... ఎగతాళిగా నవ్వుతున్నావ్‌గానీ .. రెండ్రోజులకీ— మూడ్రోజులకీ ఒకొక్క ప్రభుత్వం వస్తూంటే ...ఎవడు జ్ఞాపకం పెట్టుకుంటాడవన్నీ ... అమాటకొస్తే ... నీకేం తెలుసు మహా . అప్పుడెప్పుడో 'జేమ్స్ బాండ్' ట్రయిలర్ చూపించారా అంటే ...లేదు 'బ్రూక్ బాండే' చూపించారన్నావ్."

"ఆ ఆదేగదా మీరు చెప్పేది" పకాలున నవ్వింది రమణి". . ఆ ..ఆదే

నేను నిన్ను అంటున్నట్లుగా ఇంకొకరు మనపిల్లల్ని వేలెత్తి చూపగూడదు. అలా వాళ్ళను చదివించి, వాళ్ళు గొప్ప పదవులు సంపాదించుకున్నాక "ఆహా మన తల్లి దండ్రులు మనకెంతమేలు చేశారు" అని ప్రతిక్షణం అనుకొనేలా మనం చేయాలి". ప్రభాకరం గొంతు గంభీరమైంది.

రమణి శ్రద్ధగా ఆలకించ సాగింది.

దేశంలో ఎందరో "తమకేచదువు లేదుకదా—పిల్లల్ని మాత్రం ఎందుకు చదివించడం—చదినవాళ్ళంతా ఇప్పుడేం చేస్తున్నారు గనుక...." అంటూ వాళ్ళ కున్న ఈతిబాధలకు ఇలాంటి మాటలను అడ్డు పెట్టుకొని — అసలు చదివించక, చదివించినా ఏ 'మెట్రిక్' వరకో అందం దనిపించి,గుమస్తాపనులకు తోలుతున్నారు. మన పిల్లలను సమములా చేయకూడదు. మనబాధలను మనం దిగమింగి, వాళ్ళ కేం కష్టం అటంకాలు — ఇబ్బందులు రాకుండా — చదివించి, పైకి తీసుకు రావాలి—తెలిసిందా....?

"అయితే ఈ రోజు ఆ ఫీ సు కు 'నామం' పెట్టిస్తేనా" నిట్టూర్చింది రమణి.

"చిత్తం—రమణీమణీ - జే బు లో చిల్లి గవ్వ లేకుండా బయటికి ఎలాపోను-? ఈరోజు 29 వ తారీఖు—శుక్రవారం. నేను సెలవుపెడితే, రేపు ఏదో ఆఫీసుకు సెలవు తగలబడింది. ముప్పైఒకటి ఆదివారం. ఆపైన ఒకటవతేదీ—షరా. మామూలే.— ఈ సెలవుల్లో గనక "పజిల్" బాగా సాల్వుచేశానో, ఇక చూస్కో.. ఫస్టు ప్రైయిజో-లేక సెకండో.. కొట్టిపారేస్తాను."

"ఆ..కొడుతున్నారుగా..నెల., నెలా.. పరేగాని ఈరోజు చద్దిఅన్నం మిగల లేదు. కాస్త ఆగి ఒకేసారి, మధ్యాహ్నం వేడి అన్నం తినేయండి...." టిఫిన్ తయారుచేయడానికి డబ్బులేదనకుండా - రమణి ఇబ్బందిపడుతూ చెప్పింది.

"పొదుపు మన ముఖ్య కర్తవ్యం అనుకో... అయినా ఆకలితో ఆఫీసులో పనిచేయవచ్చునుగాని—వూరికే కూర్చో వడం కష్టం. "ప్రభాకరం గొణుక్కుంటూ పేపరిస్తైపు దారితీశాడు.

కాలకృత్యాలు ముగిశాక ప్రాస్పేపు అటూ ఇటూ తిరిగాడు. "పజిల్" కాగి తాలు తిరగేశాడు.

మధ్యలో పంటగదిలోకి తొంగి చూశాడు.


అన్నం ఉడుకుతున్న శబ్దమే కాని అన్నం అయినట్లు లేదు.

దూరంగా ఒకపిల్లి కడుపుకాలిన సువి షిలా అటూ ఇటూ తిరగసాగింది ప్రభా కరంతోపాటు.

"పాపం—దానికీ ఈరోజు టిఫిన్ దొరకలేదు కాబోలు" ప్రభాకరం నవ్వు కుంటూ—వాచీ చూసుకున్నాడు. తొమ్మి దయింది.

"నాన్నా...." ఏడుస్తూవచ్చిన రవి బెరుకుగా తండ్రివైపు చూడసాగాడు.

"ఏరా ఇంకా స్కూలుకు వెళ్ళలా" అంటూనే అటు చూసిన ప్రభాకరానికి వాడిచేతిలో పలకచుట్టూ వుండే చెక్క మాత్రమే కనిపించింది.




"ఏమిట్రా అది" కోపంగా అడిగాడు ప్రభాకరం.

తండ్రి కోపంగా చూడటం చూసి మరింత భయం వేసింది రవికి.

ఏడుస్తూనే చెప్పాడు ......"బడికి వెళ్తుంటే చెయ్యిజారి పలక క్రింద పడిందని—వెనకాల వస్తున్న సైకిల్ చక్రం దానిపై కెక్కి పలక విరిగిపోయిందని.. సైకిల్ అబ్బాయి వెనకాల తరుము కొస్తుంటే—భయంవేసి—ఇంటికి పరుగెత్తుకొంటూ వచ్చానని."

"వెధవా వూరికేవచ్చిన బంగారం లాంటి పలక విరగ్గొట్టావు కదరా?...." బుగ్గమీద ఒక్కటిచ్చాడు ప్రభాకరం.

రమణి వంటగదిలోనుండి ఇదంతా చూస్తూ—తన పనిలో వుండిపోయింది.

గోపి, శివరాముడు ఒకరిమొహాలొకరు చూసుకోసాగారు.

రవి ఏడుపు హైస్థాయి నందుకుంది.

"సారీ ..సార్ ..పిల్లవాణ్ని కొట్టకండి."

గుమ్మందగ్గర ఆ అగంతకుని మాటలు విని—ఆశ్చర్యంగా అతనివైపు చూశాడు ప్రభాకరం.

"అసలు నాదే పొరబాటండి—బ్రేకు సరిగ్గాపడక చక్రం పలకపై కెక్కిపోయింది. నేను పలక కొనుక్కోమని రూపాయి ఇవ్వడానికి దగ్గర కొస్తుంటే-మీవాడు పారిపోతున్నాడు." నవ్వుతూ రూపాయినోటు ఇవ్వబోయాడు ప్రభాకరానికి.

"అబ్బెబ్బే.... నెవర్ మైండ్ ....ఫర్వా



లేదు. నేను వాడి కింకోపలక కొంటా లెండి'' ప్రభాకరం తల ఆడించసాగాడు.

''సారీ .మీరలా అనకండి—ఇందా బాబూ . చేతిలో పెట్టుకో ఈ రూపాయి.. బాగా చదువుకో ఏం'' అంటూ రూపాయినోటు చేతిలోపెట్టి—బుగ్గమీద చిటికెవేసి ''వస్తానండీ''—అని తుర్రున వెళ్ళిపోయాడు—అతను.

రూపాయి పట్టుకొని అలాగే తండ్రి మొహంలోకీ చూడసాగాడు రవి. బిక్క మొహంతో.

ప్రభాకరం ఒక్కక్షణం అలాగే నిలబడి చటుక్కున రవిని ఎత్తుకొంటూ '' ''మాబాబే ...ఏడవకురా . ఈరోజు బడికి వెళ్ళొద్దులే ...ఎంచక్కా ''లీవు'' పెట్టు. మనిద్దరం ఆడుకుందాం .. ఏదమ్మా ... ఆ రూపాయినోటు బుజ్జి మంచోడు ఏమేమ్ రమణీ మణీ . మేమలా హోటల్ కెళ్తాం అన్నట్లు నీకు ఇడ్లీ కావాలా ''పెసరట్ కావాలా?'' కనుక్కోడానికి వంటగదిలో కెళ్ళాడు.

రమణి అతనివైపు బాధగా చూసింది.

ఆ చూపులో జాలి కోపం . నిర్లిప్తత వెనకాం— అంతకుముందే అతనుచెప్పిన 'పిల్లలకు చదువుగురించి పెద్దల బాధ్యత' పాఠం తాలూకు సారాంశం ప్రదర్శించింది— అతన్ని మౌనంగా ప్రశ్నించింది.

ప్రభాకరం అప్రయత్నంగా తల వంచుకున్నాడు.